# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 14 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 25 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 14 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 25 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్...

- రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీకి నిర్ణయం
- ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ
- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా వివరాల సేకరణ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వచ్చే ఏడాది జూన్ నాటికి 1.4 కోట్ల కార్డుల జారీ లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకం గా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్ మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాడు సచివాలయంలో ఎఫ్‌బీఎం ఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి,

వివరాలు 2లో..

# ఇక సెలవు

## ముగిసిన ధర్మేంద్ర అంత్యక్రియలు... అశ్రునయనాల మధ్య నట దిగ్గజానికి తుది వీడ్కోలు



- బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర అంత్యక్రియలు పూర్తి
- ముంబైలో అనారోగ్యంతో 89 ఏళ్ల వయసులో కన్నుమూత
- అంతిమ యాత్రకు తరలివచ్చిన అమితాబ్, ఆమిర్ ఖాన్
- ఆయన మరణించిన రోజే 'ఇక్కీస్' చిత్రం పోస్టర్ విడుదల
- భారత సినీ పరిశ్రమకు తీరని లోటన్న ప్రముఖులు

వివరాలు 2లో..



# సమాజంలో మార్పు కోసమే నైతిక విలువలతో కూడిన విద్య

- మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నామన్న లోకేశ్
- పెట్టుబడులతో పాటు నైతిక విలువల్లోనూ ఏపీని అగ్రగామిగా నిలుపుతామన ధీమా
- తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్: నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలోనే కాకుండా, నైతిక విలువలను

వివరాలు 2లో..

# ఎన్టీఆర్ ప్రభావం వల్లే నాపై మరక పడలేదు



- ప్రస్తుత రాజకీయాలు కలుషితమయ్యాయన్న మంత్రి తుమ్మల
- తన రాజకీయ జీవితంపై ఎన్టీఆర్ ప్రభావం ఎంతో ఉందని వెల్లడి
- ఎన్టీఆర్ శిష్యుడినని చెప్పుకోవడం గర్వంగా ఉందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు కలుషితమైపో యాయని, విలువలు

వివరాలు 2లో..

# కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు

- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్
- గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
- వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు."తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని

వివరాలు 2లో..

# భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం..

## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం
- కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్
- పలువురు కేంద్ర మంత్రులు, విదేశీ న్యాయమూర్తులు హాజరు



పెన్ పవర్ డెస్క్:భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' లో పేర్కొన్నారు.

వివరాలు 2లో..

# వాళ్లు అంగీకరిస్తే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను

## సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు



- అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని వెల్లడి
- ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య
- అధిష్టానం తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉండాలని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఐదేళ్లు తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వం తీసుకుంటుందని అన్నారు.అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుందని

వివరాలు 2లో..

# మా పంచసూత్రాలు చూసి జగన్ ఏడుస్తున్నారు


- జగన్‌కు కుట్రలు, ఈర్ష్య పెరిగిపోయాయన్న మంత్రి అనగాని
- కూటమి పాలనలో రైతుల సంతోషాన్ని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శ
- పంచసూత్రాలతో రైతులను ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా చేస్తామని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయ కూడా పెరిగిపో తున్నాయని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

# రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో తుపాను




- హిందూ మహాసముద్రంలో ఒకేసారి క్రియాశీలకమైన మూడు వ్యవస్థలు
- తమిళనాడులోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- రాబోయే కొద్ది రోజుల పాటు కొనసాగనున్న భారీ వర్షాలు
- శనివారం నుంచి ఏపీ దక్షిణ కోస్తాపై ప్రభావం!

వివరాలు 2లో..

# పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు

- టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
- అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
- స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకు లుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరా

వివరాలు 2లో..

# మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

- ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు
- భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు ఆపేయాలని డిమాండ్
- ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశించి లేఖ



పెన్ పవర్ డెస్క్: మావోయిస్టులపై సీరియస్‌గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలోగా మావోయి స్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక

వివరాలు 2లో..

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# పిజిఆర్ఎస్‌లో 200 పైగా అర్జీలు స్వీకరణ

- పుష్కరాల నేపథ్యంలో శాఖల ప్రతిపాదనలు హెచ్ఓడీలకు పంపాలి
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 24**
స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు భూ సంబంధిత, కుటుంబ, సంక్షేమ సమస్యలను కలెక్టర్ కు వినిపించారు.



ఈ సందర్భంగా పిజిఆర్ఎస్‌లో మొత్తం రెండు వందలకుపైగా అర్జీలు స్వీకరించబడినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రతి శాఖాధికారి వ్యక్తిగత బాధ్యత తో సమస్యల్ని నిర్దిష్ట కాలం లో పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై స్పష్టమైన విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

అధికారులతో సమీక్షా:

జిల్లా రెవెన్యూ, అభివృద్ధి, హౌసింగ్, సంక్షేమ శాఖలకు చెందిన ఐదుగురు ముఖ్యాధికారులతో పలు సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ సర్వే పురోగతి, భూ రికార్డుల శుద్ధి, రెవెన్యూ వివాదాల పరిష్కారం , ప్రజలకు పారదర్శక సేవల అందుబాటుపై కలెక్టర్ దృష్టి సారించారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత శాఖలు వెంటనే తమ ప్రతిపాదనలు హెడ్‌ఆఫీసులకు పంపించాలని జిల్లాకలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల మంజూరుకు జిల్లావ్యాప్తంగా సర్వేను ఈనెల 30లోపు పూర్తి చేయాలని, స్థలం ఉన్నా ఇల్లు లేని అర్హులందరి వివరాలను నిర్ణీత యాప్‌లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. నమోదు గడువు దాటితే పేదలకు గృహ మంజూరులో మరో 2%-%3 సంవత్సరాల ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు.

**పిజిఆర్ఎస్‌లో వచ్చిన కొన్ని అర్జీలు**

తాళ్లపూడి నివాసి మల్లిపూడి కుటుంబరావు కోరుకొండ మండలం మధురపూడిలో 5.65 ఎకరాలు, గాడాలలో 14.065 ఎకరాల భూమిని ధర్మతేజా సోషల్ సర్వీస్ సొసైటీ పేరుతో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని చేసిన అర్జీపై తహసిల్దార్ విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.కాతేరు కు చెందిన కే. దళయ సర్వే నం. 110/3లోని నిషేధ జాబితాలో ఉన్న భూమి రికార్డుల సవరణ కోరగా, సమగ్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కేతా వెంకట్రావు, సరోజ తమ కూతుళ్లు పద్మావతి, తోట రాణి తమను చూసుకోకపోవడం, గతంలో వారి పేరుతో చేసిన భూ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని చేసిన అర్జీపై ఆర్డీవో చర్యలు తీసుకోవాలని సూచించారు. కోటిలింగాలపేట కు చెందిన పి. జగదీశ్ రీ-సర్వే రిపోర్ట్ సవరణ కోరడంతో, సంబంధిత రికార్డులు పరిశీలించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, ఎస్డిసి పి. భాగ్యలక్ష్మి, డీఎస్పీ విద్య, సీపీవో ఎల్. అప్పలకొండ, డీఎల్‌డిఓ పి. వీణాదేవి, జిల్లా అధికారులు ఆర్. సురేష్, వి. పార్వతి, ఎన్. బుజ్జి, కే. తిలక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

### మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్ పవర్,నవంబర్ 24:** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్లు నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొని తమ అర్జీలు సమర్పించారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి, సమస్యలన్నిటికీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. తాను అందుబాటులో లేని సందర్భాల్లో ప్రజల సమస్యలు తన దృష్టికి తక్షణమే తీసుకువచ్చేలా ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు పాల్గొన్నారు.

### పెన్ పవర్ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు -

## వానపల్లి సంతలో శుభ్రత పనులు





**కొత్తపేట,పెన్ పవర్, నవంబరు 24:** వానపల్లి సంత మార్కెట్ ప్రాంతంలో పెన్ పవర్ దినపత్రికలో శనివారం ప్రచురించిన చెత్త సమస్యపై వార్తకు పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. ఉదయం నుంచే శానిటేషన్ బృందాలు రంగంలోకి దిగి రోడ్డుకి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించారు. బిళ్లకుర్రు రోడ్, వానపల్లి రహదారి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ,స్థానిక మస్జిద్ పరిసరాల్లో సోమవారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ "సమస్యపై మీడియా సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలు చేపట్టాం. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా రోజువారీ శుభ్రతను కట్టుదిట్టం చేస్తాం" అని తెలిపారు. దుర్వాసన నివారణ కోసం బ్లీచింగ్ పౌడి,శానిటైజర్ చల్లే పనులు కూడా చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

చెత్త కారణంగా తెల్లవారుజామున పొలాలకు వెళ్లే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన అధికారులు శాశ్వత పరిష్కారం కోసం వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రజలు కూడా చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని పంచాయతీ విజ్ఞప్తి చేసింది.సంత ప్రాంతం శుభ్రంగా మారడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, వేగంగా స్పందించిన అధికారులను అభినందించారు.


PEN POWER 24 NEWS
PEN POWER
పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
पेन पवर
**వానపల్లి సంత మార్కెట్ ప్రాంతం చెత్తకుప్పగా మారింది ప్రజల ఆవేదన**
వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
epaperpenpower.in
23 Nov 2025 - Page 4

## పవన్ పర్యటనలో రెచ్చిపోయిన తెలుగు తమ్ముళ్లు..

### లోపలికి వెళ్లడానికి ప్రోటోకాల్ వ్యక్తులను ఎందుకు పంపరని బొడ్డు వర్గం పోలీసులుపై ఘర్షణ ..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 24:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మధురపూడి విమానాశ్రయంలో పవన్ పర్యటనలో రెచ్చిపోయిన తెలుగు తమ్ముళ్ళు పెందుర్తి వర్గం, బొడ్డు వర్గం మధ్య ఘర్షణ, పరస్పరం బూతులతో రెచ్చిపోయిన తెలుగు తమ్ముళ్లు ప్రోటోకాల్ లేకపోయినా పెందుర్తి వర్గం ని లోనికి పంపారని తమను పంపించడం లేదని టెర్మినల్ వద్ద బొడ్డు వర్గీయుల ఆందోళన

లోనికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న తమను అడ్డుకున్నారని పోలీసులపై వాగ్వాదాన్ని దిగిన బొడ్డు అనుచరులు

ఇరువర్గాల నాయకుల మధ్య కొట్లాట వరకు దారి తీసిన వాగ్వాదం

ఈ సందర్భంగా ఇరు వర్గాల నాయకులకు సర్ది చెప్పి విడదీసిన పోలీసులు రాజానగరం తెలుగుదేశం ఇరు పార్టీ నేతలు నాయకులు సద్ది చెప్పారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్

**కొవ్వూరు, చాగల్లు, పెన్ పవర్, నవంబర్ 24:** అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు, చాగల్లు మండలాల్లోని చాగల్లు, దొమ్మేరు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రైతులతో, అధికారులతో, పిపిసి సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని, ఏ రోజుకు ఆరోజు మధ్యాహ్నం ఒంటి గంటలోగా ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చెయ్య గలిగితే సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతుల కోసం మాత్రమే పని చెయ్యాలని పేర్కొన్నారు. రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 దాటితే కొనుగోలులో ఇబ్బందులు రావచ్చని, అయితే రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్వో వి.పార్వతి, డీఎం బి.గణేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





# రంపచోడవరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఐటిడిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ వేదిక



**రంపచోడవరం, పెన్ పవర్,నవంబర్ 24 :** ఏజెన్సీ సమస్యలను గుర్తించి, వాటిని వేగంగా పరిష్కరించేందుకు ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన ప్రజా రంపచోడవరం ఐటిడిఏలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో సుమారు 85 దరఖాస్తులు స్వీకరించినట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు.సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభమ్ నొక్వాల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఏపీఓ డీఎన్వీ రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు గ్రీవెన్స్ నిర్వహించారు.దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన పరిష్కారం అందించాలని ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డీఎల్డీఓ కోటేశ్వరరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఎడీఏ రామ్మోహన్, పిహెచ్ఓ దేవదానం, మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సరిత, తహసిల్దార్ బాలాజీ, జిసిసి డిఎం జయశ్రీ, ఇంజనీర్ కనకేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, ఉపాధి హామీ ఏపీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక పర్యటనలో చిన్నారులను అభినందించిన డైట్ లెక్చరర్





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 24:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రధాన ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాలను మండల పాఠశాలల పరిశీలకురాలు, డైట్ లెక్చర్ శ్రీమతి ఎల్. చూడామణి శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థుల గుణాత్మక విద్యాభివృద్ధి కోసం అమలు చేస్తున్న జి ఎఫ్ ఎల్ ఎన్ పరీక్ష విధానం నిర్వహణ, అమలు తీరును ఆమె పరిశీలించారు. తరువాత తరగతులను సందర్శించిన ఆమె, విద్యార్థులు స్వయంగా కిచెన్ గార్డెన్‌లో పెంచుతున్న వంకాయ, గోరుచిక్కుడు, బీరకాయ, బెండకాయ, టమాట, అరటి వంటి మొక్కలను పరిశీలించి చిన్నారుల పట్ల మక్కువ వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రకృతితో అనుసంధానం చేస్తూ విలువలతో కూడిన పాఠ్య బోధన అందిస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్ కుమార్ సేవలను ఆమె మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డైట్ విద్యార్థి నరుకుల జ్ఞానశ్రీ నీలవేణి పాల్గొని విద్యార్థులకు ఆన్లైన్ పరీక్షలు నిర్వహించారు.

# సీనియర్ పాత్రికేయుడు గుత్తికొండ శ్రీనివాసరావు అకాల మరణం



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 24 :**సీనియర్ పాత్రికేయుడు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ న్యాయవాది గుత్తికొండ శ్రీనివాసరావు( 55) అనారోగ్యంతో సోమవారం మధ్యాహ్నం మరణించారు. ఆయన ఉంగుటూరు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. గతంలో ప్రజాశక్తితో, వార్త పాటు పలు పత్రికల్లో రిపోర్టర్గా పనిచేశారు. ఆయన మృతికి ఐజేయు జాతీయ కార్యదర్శి సోమ సుందర్, పెన్ పవర్ ఏపీ స్టేట్ బ్యూరో అల్లంశెట్టి శ్రీనుబాబు, ఉంగుటూరు నియోజవర్గ రిపోర్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, ఉంగుటూరు మండల అధ్యక్షుడు ముప్పన భుజంగరావు, అర్జ వీరస్వామి, భీమవరం ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కిషోర్, విశ్రాంత న్యాయమూర్తి బొమ్మిడి అప్పారావు తదితరులు భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# రైతన్న మీ కోసంవారోత్సవాలు..




**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 24 :**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశములు మేరకు ఈనెల 24 నుండి 29 వరకు రైతన్న మీకోసం వారోత్సవాలు అడ్డతీగల మండలంలో నిర్వహిస్తున్నట్లు అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు . ఈ వారోత్సవాలలో రైతులందరికీ కూడా ప్రతీ ఎకరా కు సాగు నీరు అందించే దిశ గా సమర్ధ నీటి నిర్వహణలో అమలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు . నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మరియు పంటల మార్పిడి పాటించి రాగులు,జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్ళీ డిమాండ్ వచ్చింది, చిరుధాన్యాల సాగు మరింత పెరగవలసి ఉంది అని ఆయన తెలిపారు . వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంభించాలి అని రైతులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందుసేద్యం పై 100% సబ్సిడీనీ రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిం దాని, వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలి అని, ఫుడ్ ప్రాసెసింగ్ రంగం దానికి నాంది పలుకుతుంది అన్నారు. కాఫీ, కోకో, కోకోనట్ వంటి పంటలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది అని, రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ పథకం కింద రెండు విడతలలో రైతులందరికీ జమ చేయడం జరిగింది అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రత్యేక నష్టపరిహారం ప్రకటించడం జరిగిందన్నారు.పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి పశు వులకు నీటితొట్టి నిర్మాణం, మెరుగైన వసతి గృహాలు, గోకులాలు , పశు గ్రాశాల పెంపకం, పశు దానా పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు అన్ని రకాల టీకాలు అందజేయడం జరుగుతుంది అన్నారు. మాంస ఉత్పత్తికి బ్రెయిలర్ కోళ్ల పెంపకంతో పాటు దేశవాళి కోళ్ల పెంపకం ప్రోత్సహించి, మాంస ఉత్పత్తి, సిద్ధి కేంద్ర స్థాపన విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు. ఈ విషయాలన్నీ కూడా ప్రతి సచివాలయం వారిగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గ్రూప్ లీడర్ గా , యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, సి ఏ ఎస్ ఈ మార్కెట్ కమిటీ మెంబెర్స్ ఈ టీమ్ అంతా కలిసి ప్రతీ రైతు సేవా కేంద్రం వద్ద అందరు రైతులకు పైన తెలిపిన ఆరు రోజులలో అవగాహన కల్పించారుకల్పించారు.

# డాక్టర్ అడ్డాల సత్యనారాయణకు రాష్ట్ర స్థాయి పురస్కారం




**కాకినాడ రూరల్,పెన్ పవర్,నవంబర్ 24:** దంత వైద్య రంగంలో విశిష్ట సేవలందించినందుకు కాకినాడకు చెందిన దంత వైద్య నిపుణుడు, ఐడిఎ కాకినాడ శాఖ కార్యదర్శి అడ్డాల సత్యనారాయణకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. విజయ నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి దంత వైద్యుల సదస్సులో ఆయనకు ఈ అవార్డు అందజేశారు.పేదలు, విద్యార్థులు, గ్రామీణ ప్రజలకు ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సమాజ ఆరోగ్యంపై అవగాహన కల్పించినందుకు ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా డా. సత్యనారాయణ మాట్లాడుతూ:"నోటి ఆరోగ్యం అంటేనే శరీర ఆరోగ్యం.పిల్లల నుండి పెద్దల వరకు ప్రతిఒక్కరూ దంత సంరక్షణపై శ్రద్ధ పెట్టాలి.భవిష్యత్తులో కూడా కాకినాడ మరియు పరిసర గ్రామాల్లో దంతవైద్య సేవలను మరింత విస్తృతంగా అందిస్తాను"అనిపేర్కొన్నారు. ఈ కార్యాచరణలో సహకరించిన ఐడిఎ వైద్యులు డా.వి.వి.రావు,డా.నాగేంద్ర,డా. సిరాజ్,డా.శ్రీవల్లి,డా.మధుమిత,డా. రఘురామ్,ఐఎమ్ఎ వైద్యులు డా.వై. కళ్యాణ్ చక్రవర్తి,డా.చిట్ల కిరణ్, డా. నర్సింగ్,ఆడబాల ట్రస్ట్ సభ్యులు, ఆదిత్య కళాశాల నాయుడు మరియు తేజకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.డా. అడ్డాల రాష్ట్ర స్థాయిలో ఈ పురస్కారం పొందడం పట్ల కాకినాడ నగర ప్రముఖులు,వైద్య వర్గాలు అభినందనలు తెలియజేశారు.

# మొంథా తుఫాన్ బాధిత రైతులను ఆదుకోండి: బికేఎస్ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా విజ్ఞప్తి



**ప్రత్తిపాడు, పెన్ పవర్ , నవంబర్ 24 :**మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించాలని బికేఎస్ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్‌ను కోరింది. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉన్నత అధికారులను కలిసి బికేఎస్ ప్రతినిధులు విజ్ఞప్తిపత్రం అందజేశారు. తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రత్యేక నష్టపరిహారం, అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు, రవాణా ఆలస్యం వంటి సమస్యల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా, ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు, సభ్యులు కాకిలేటి వీర్రాజు, కుంచే నాగేశ్వర రావు, దోమాల కృష్ణ జడ్జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు జనసేన అండ




**పెన్ పవర్ ఉంగుటూరు– నవంబర్ 24:**జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి పార్టీ అండగా నిలుస్తుందంటూ ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. పార్టీ సభ్యులంటే పార్టీకి కుటుంబ సభ్యులేనన్న భావంతో బాధిత కుటుంబాల పట్ల మానవతా దృష్టితో ముందుకు సాగుతున్నామని అన్నారు.


సోమవారం ఆయన ఉంగుటూరులో జరిగిన కార్యక్రమంలో ప్రమాదాల్లో మరణించిన ముగ్గురి కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.15 లక్షల పరిహారం చెక్కులను అందజేశారు.

ఉంగుటూరు మండలం చేబ్రోలు కి చెందిన తుంపల శుభాష్, చిలకంపాడు కి చెందిన సత్యనారాయణ, అప్పన్నపేట కి చెందిన అంజూరి మావుళ్ళు వేర్వేరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులకు పరిహార చెక్కులను అందజేసి ఆదుకున్నారు.

కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ ప్రజల కోసం పార్టీతో పాటు తానే వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ధర్మరాజు తెలిపారు.

# కార్యదర్శి గుండెపోటుతో మృతి





**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్. 24:**తూర్పు గోదావరి జిల్లా అనంతపల్లి పంచాయతీ గ్రేడ్–1 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉంగుటూరు గ్రామానికి చెందిన వంగపండు శ్రీదేవి (56) గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు గురువారం మృతి చెందారు.

స్వగ్రామం ఉంగుటూరు కు చెందిన శ్రీదేవి గారు గతంలో ఉంగుటూరు మండలంలోని రావులపర్రు, కాగుపాడు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం జరిగిన బదిలీలలో భాగంగా ఇటీవల తూర్పుగోదావరి జిల్లా అనంతపల్లి పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు.

వారి మృతిచెందిన విషయం తెలిసిన ఉంగుటూరు మండలం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా విశ్రాంత పంచాయతీ విస్తరణ అధికారి షేక్ సంశుద్దిన్, పంచాయతీ కార్యదర్శులు నేతల విజయ్‌కుమార్, బొడ్డు రవిచంద్రకుమార్, నీలం ప్రసాద్, గిరిధర్ శ్రీనివాసరావు తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# భవాని మాలదారుల భిక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**అంబాజీపేట,: పెన్ పవర్, నవంబర్ 24:** మాచవరం గ్రామంలో భవాని సేవా సమితి ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించిన భిక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది. మాచవరం శివాలయం రోడ్డు డీకే గార్డెన్స్ సమీపంలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద భవాని మాల, అయ్యప్ప మాల, శివమాల, వెంకన్న మాల, షిరిడి మాల ధరించిన భక్తులకు ప్రత్యేక భిక్ష ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతలపట్ల భక్తులకు ఉన్న విశ్వాసం, సనాతన ధర్మ పరిరక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను ప్రశంసించారు.

భవాని సేవా సమితి సభ్యులు భక్తులకు అన్నదానంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. స్థానికులు, కూటమి నాయకులు దొమ్మేటి సాయికృష్ణ, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి రామారావు, పితాని రామకృష్ణ, అక్కల సత్తిబాబు, కొప్పినీడి ఈశ్వరరావు, సరెళ్ల వెంకటేశ్వరరావు, పితాని ఈశ్వరరావు, ,సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఐటియు అఖిల భారత, జిల్లా మహాసభలను

# జయప్రదం చేయాలని పిలుపు



**పెన్ పవర్ – తాడేపల్లిగూడెం, నవంబర్ 24:**తాడేపల్లిగూడెం అపరాల మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో, రాబోయే సిఐటియు అఖిల భారత మహాసభలు, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సభ్యులు కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశం స్థానిక అపరాల ఆఫీస్ చుక్కా అప్పలస్వామి భవనం లో చిటికిన రాము అధ్యక్షతన జరిగింది.

సభ ప్రారంభంలో అమరజీవి కామ్రేడ్ చింతకాయల బాబూరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున "జోహార్ కామ్రేడ్ చింతకాయల బాబూరావు", "సాధిస్తాం సాధిస్తాం" అంటూ నినాదాలు చేశారు.

కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ –

సిఐటియు జిల్లా మహాసభలు పెనుగొండలో నవంబర్ 29, 30 తేదీల్లో,

సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకూ జరుగనున్నట్లు తెలిపారు.

గత మూడు సంవత్సరాల కాలంలో కార్మిక ఉద్యమాలు, ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చలు జరగనున్నాయని పేర్కొన్నారు. సిఐటియు ప్రధానంగా ఉద్యోగులు–కార్మికుల సమస్యలపైనే నికరంగా, నిజాయితీగా పోరాటం చేస్తున్నదని చెప్పారు.

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. లేబర్ కోడ్లను అమలు చేయడానికి ప్రభుత్వాలు వేగం పెంచాయని, దీనిపై ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున నిరసనలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు, పని గంటలు, పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టాలు అమలు కావడం లేదని, యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. మహిళా కార్మికులను అర్ధరాత్రి షిఫ్టుల్లో పెట్టడం, పని గంటలను 13 గంటలకు పెంచడాన్ని ధ్వజమెత్తారు.

కార్మికుల శ్రమతోనే సంపద సృష్టి అవుతుంది, కానీ వారిని రక్షించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మహాసభల్లో సమరశీల పోరాటాల కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

తాడేపల్లిగూడెం పట్టణంలోని ఉద్యోగులు, కార్మిక వర్గం మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పాల్గొన్న వారు

సిఐటియు పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను, చిటికిన రాము, అయినాల సత్యనారాయణ, అడపా లోవ, యడ్ల శ్రీను, దాసరి రాజు, సుందరపు అప్పలనాయుడు, నాగేశ్వరరావు, చిట్టేటి సత్యనారాయణ, బుద్దాల తాతారావు తదితరులతో పాటు అపరాల మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ర్యాలి దేవస్థానంలో 26న మాస కళ్యాణం

**భక్తుల కోరికల సాధనకు మాస కళ్యాణం**

**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్24:**ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ద% గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రవణ నక్షత్ర మాస కళ్యాణం 26.11.2025 మహాశివరాత్రి రోజున అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది.వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ ప్రయాణం, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన కోరికల సాధన కొరకు ఈ మాస కళ్యాణం భక్తులకు ప్రత్యేక ఫలప్రదమైందని అర్చకులు తెలిపారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య అనుగ్రహం పొందవలసిందిగా కోరారు.

మాస కళ్యాణంలో పాల్గొనదలచిన భక్తులు టికెట్ రూ.750 చెల్లించి, తమ వివరాలను ం91 9911334733 నంబర్‌కి వాట్సాప్ ద్వారా పంపి నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. చెల్లింపులు అకౌంట్ నెంబర్ / %ు=% కోడ్ ద్వారా స్వీకరించబడతాయని పేర్కొన్నారు.పూజను ఆన్‌లైన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి 5 నిమిషాల ముందుగా వీక్షణ లింక్ పంపబడుతుంది. పాల్గొన్న భక్తులకు ప్రసాదం పోస్టు ద్వారా పంపించనున్నట్లు కమిటీ వెల్లడించింది.ఇంకా నమోదు చేయని భక్తులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి వెంకట రమణ మూర్తి తెలిపారు.



## లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ కులగణన,

## ఏబీసీడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్





**పెన్ పవర్ – తాడేపల్లిగూడెం నవంబర్ 24:** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పిలుపు మేరకు, పశ్చిమ గోదావరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వర్తనపల్లి కాశీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై కీలకమైన డిమాండ్లతో జిల్లా కలెక్టర్, రాజ్యసభ సభ్యులకు వినతిపత్రం అందజేశారు.

తాడేపల్లిగూడెం లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో, రాబోయే స్థానిక సంస్థల (%ాశీఝశ్రీ దీశీఎం%) ఎన్నికల్లో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ కులగణన మరియు ఏబీసీడి వర్గీకరణను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల గడువు ముగియడంతో త్వరలో ఎన్నికలు జరగనున్నాయని ప్రభుత్వం సంకేతాలు ఇస్తున్న సందర్భంలో, రిజర్వేషన్ల ప్రక్రియ స్పష్టత లేకుండా ఎన్నికలు జరిపితే 56% బీసీ జనాభాకు తీవ్రమైన నష్టం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. గతంలో అమలు చేసిన 34% రిజర్వేషన్లు 24% కి పడిపోయాయని, దీనిపై సుప్రీంకోర్టు, హైకోర్టుల తాజా తీర్పులు కూడా బీసీలకు అనుకూలంగా లేవని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

వినతిపత్రం లో ప్రస్తావించిన డిమాండ్లు

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలి

సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాల ఆధారంగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఎమ్పిరికల్ డేటా సేకరించాలి

రిజర్వేషన్లను ఏబీసీడి వర్గీకరణ ఆధారంగా అమలు చేయాలి

బీసీ రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

చట్టసభలు, రాజ్యసభ, శాసన మండలి, న్యాయవ్యవస్థ, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రకారంగా అమలు చేయాలి

మహిళా రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి

ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలి

బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలి

ఈ వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ కు బీసీ నాయకులు అందజేశారు.


ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొడవర్తి శివప్రసాద్, కేశవభట్ల విజయ్, అత్తిలి బాబి, మారిశెట్టి నరసింహమూర్తి, సందక రమణ, పిన్నింటి రామకృష్ణ, చిక్కాల చందు, కూరాకుల వెంకటేశ్వరరావు, ఓర్సు వెంకటరావు, వల్లెపు దుర్గారావు, గుంజ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐవీఫ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా

# చలంచర్ల సౌమ్య నియామకం

**పెన్ పవర్ తాడేపల్లిగూడెం ు నవంబర్ 24** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (%×ఎఫ్%) పశ్చిమ గోదావరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖ దంపతులు చలంచర్ల హరిప్రసాద్, చలంచర్ల భాగ్యలక్ష్మి దేవి కుమార్తె చలంచర్ల సౌమ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహన్ రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుప్రజ ఒక ప్రకటనలో తెలిపారు.

వాసవి మాత ఆలయం పూజాది కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపించే చలంచర్ల కుటుంబం నుంచి వచ్చిన సౌమ్య రానున్న రోజుల్లో ఆర్యవైశ్య మహిళల అభివృద్ధి, వైశ్య సమాజ పురోభివృద్ధికి కృషి చేస్తారని పలువురు ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేశారు.



సౌమ్య నియామకంపై తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య మహిళలు మండ పద్మావతి, ఆలపాటి అచ్యుత లక్ష్మి, నున్న శ్రీ నాగలక్ష్మి, చొప్పర్ల రుక్మిణి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల పదవులకు అర్పిసి ఆహ్వానం

- ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ మార్పు అనివార్యం
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్
- అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు,



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 24**

పేదరికం పోవాలంటే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉందని అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. అర్పిసి ప్రధాన కార్యాలయంలో పార్టీ వారాంతపు సమావేశం పార్టీ సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో గల ప్రస్తుత ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీల కారణంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాల్సిన తరుణం ఆసన్నమైనదన్నారు. ఆంధ్రుల మౌనం కారణంగా రాష్ట్ర సంపదను కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల వారు దోచుకు పోతున్నరని ఆరోపించారు. మోదీ సర్కార్ ను రాష్ట్ర అవసరాల కోసం ప్రశ్నించే ధైర్యం లేని ఎంపీలు పార్లమెంట్ లో కొనసాగుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో స్వపక్ష , విపక్ష పార్టీలు రెండు మోడీ ని చూచిభయపడు తున్నాయని, రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెడుతున్నాయన్నారు. అసెంబ్లీ లో , పార్లమెంట్ ప్రజా ప్రతినిధులు వారి సొంత నియోజకవవర్గాల్లో సమస్యలు , అభివృద్ధి పైన గళమెత్తిన వారు ఒక్కరు లేరని విమర్శించారు. ఏపీలో అన్ని జిల్లాలకు కమిటిలను భర్తీ చేస్తు న్నామన్నారు. ఈ తరుణంలో తమ బిడ్డల భవిష్యత్ కోసం యువత, పట్టభద్రులు ఆంధ్రప్రదేశ్ లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం చేపట్టి చట్ట సభలకు రావాలన్నారు. అందుకోసం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాలకు కో – ఆర్డినేటర్లుగా, 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు కన్వీనర్ల బాధ్యతలు చేపట్టాలని ఆయన కోరారు. రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం హక్కుగా రావాల్సిన ప్రత్యేక హోదా, రాయితీలతో కూడిన విభజన హామీలు, ఆంధ్రప్రదేశ్ కు కే జి బేసిన్ వాటా , కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్, ప్రభుత్వ కడప ఉక్కు ఫ్యాక్టరి , , యూనివర్సిటీల స్థాపన, వంటి అనేక అభివృద్ధి కోసం ప్రశ్నించి, సాధించగల అంకితభావం గల ఎంపిల అవసరం రాష్ట్రానికి ఉందన్నారు. ప్రతి జిల్లా నుండి రాజకీయ మార్పే లక్ష్యంగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ లో అర్పిసి సభ్యత్వాన్ని స్వీకరించి అధ్యక్ష , కార్యదర్శి స్థానాలకు స్వచ్ఛందంగా సిద్దపడి రాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం దిశగా మార్పును సాధించుకునే బాధ్యతను ప్రతి ఆంధ్రుడు అంది పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ తిరుపతి వెంకట రవి , డి వి రమణ మూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్, ఎమ్. డి హుస్సేన్ , మేడిచర్ల శ్రీనివాసరావు, వల్లి శ్రీనివాసరావు , యర్రా బాల మురళి కృష్ణ , కారుమూరి యుగంధర్, దోషి నిషాంత్ , సుంకర వెంకట భాస్కర రంగారావు, ఇళ్ల రాము, కారుమూరి శిరీషా , లంక వీర వెంకట సత్య నారాయణ , మాసా సుభద్ర , , కంది వలస రమణ , మండవల్లి సూరిబాబు , కాకర ప్రసాద్ , సుందర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు ను పరామర్శించిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 24:**సతీ వియోగం తో బాధపడుతున్న నగర ప్రముఖులు సంఘ సేవకులు, కైలాస భూముల నిర్మాత పట్టపగలు వెంకట్రావును మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం పరామర్శించారు. ఏ .వి నగరం నుండి పట్టపగలు స్వగ్రహానికి వచ్చి అనంతలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టపగలు వెంకటరావు ఆయన సతీమణి క్యాన్సర్ అనారోగ్యం, చెన్నై, విశాఖ ఆస్పత్రిల్లో జరిగిన జరిగిన చికిత్స గురించి యనమలకు కు వివరించారు. ధైర్యంగా ఉండాలని అనంతలక్ష్మి ఆత్మ కు శాంతి కలగాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంత రామలక్ష్మి, శుక్రవారం ఉదయం నోటి క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ విశాఖపట్నం అపోలో హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన సంగతి విధితమే. వెంకటరావును పరామర్శించిన వారిలో గన్ని కృష్ణ , గంగిన హనుమంతరావు, కోనేరు వివేకానంద, అక్కిన కోటేశ్వరరావు, కడియాల రాజశేఖర్ , బోట్ల వీరబాబు, జానా కేశవ, నూనె సాయిబాబా, నోడగల సుధా, కరగానివేణు, మన్నె సుబ్బారావు, ఎల్ఐసి ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితులు ను పరామర్శించిన ఇజ్రాయిల్



**అల్లవరం,పెన్ పవర్,నవంబర్ 24:**అల్లవరం మండలం తుమ్మలపల్లి%ొ% లో కాట్రు రామకృష్ణ నివాసంలో రిఫ్రిజిరేటర్ పేలి అగ్ని ప్రమాదం సంబంధించి ధ్వజమైన ఇంటిని పరిశీలించి ,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, వైస్ ఎంపీపీ వడ్డీ గంగాభవాని,ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరీ,గ్రామ కమిటీ అధ్యక్షులు శాంతికిరణ్ , మాజీ ఎంపీటీసీ గంగాధర్, ప్రసాద్ రావు మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# రైతన్న... మీకోసం...



**రౌతులపూడి పెన్ పవర్ పెన్ పవర్ నవంబరు 22** ఈనెల 24 నుంచి వచ్చే డిసెంబర్2వ తేదీ వరకూ 'రైతన్న–మీకోసం' కార్యక్రమం ఇంటి ఇంటికి సర్వే నిర్వహించనున్నారు. రైతుల జీవనోపాధి, ఆర్థికస్థితి, నైపుణ్యాభివృద్ధితో అంచనా వేసి, రైతుల్లో శాశ్వత అభివృద్ధి తీసుకు రావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో సాయంత్రంరౌతులపూడి మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశాల ప్రకారం రైతుల స్థితిగతులపై ఇం టింటా సర్వే చేస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి రైతుతో మాట్లాడడం కోసం ఏడు రోజుల పాటు హౌస్ టు హౌస్ సర్వే చేయనున్నట్టు చెప్పారు. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత వ్యవ సాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాల పట్ల రైతులకు అవగాహన కల్గించనున్నట్టు చెప్పారు. ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతుల ఇళ్లకు అధికారుల బృందాలు వెళ్తున్నామని, ఈనెల 30 నుంచి డిసెంబర్ 2 వరకూ డేటా సేకరించి విశ్లేషిస్తారన్నారు. వచ్చేనెల 3వ తేదీన ఈ డేటా ఆధారంగా 2026–27 సంవత్సరానికి సంబం?ధించిన కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేస్తామని, దాన్ని ప్రతీ రైతు సేవా కేంద్రంలోనూ కార్యశాల నిర్వ హించనున్నట్టు చెప్పారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రం ద్వారా నిర్వహించే ఈ ప్రచారం లో పశుసంవర్ధక, మత్స్యశాఖ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధి కారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసి స్టెంట్లు, ప్రగతిశీల రైతులు, ప్రాథమిక వ్యవసా య కమిటీలు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు భాగ స్వాములవుతారని తెలిపారు. ఈ సర్వే కోసం ప్రతీ మూడు కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి, ఒక అధికార బృందం రోజుకు 30 క్లస్టర్లు అంటే 90 ఇళ్లు సందర్శిస్తారన్నారు. ఒక్కో బృందం మొత్తం 540 కుటుంబాల వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ సమయంలో సీఎం సందేశం లేఖ, కరపత్రం కూడా రైతులకు అందజేస్తారన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్ విని యోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నా రు. ఇంటింట ప్రచారంలో రైతుల నుంచి సేక రించిన సూచనలు, ఫిర్యాదులను ప్రణాళిక తయారుచేసి 3న ఆర్ఎస్కే స్థాయిలో వర్కు షాప్ నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

కిర్లంపూడి ఎంపిపి, తోట రవి.



**కిర్లంపూడి,పెన్ పవర్, నవంబర్ 24**: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు. ఈ నెల 24 నుంచి 29 వరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాలను కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో ఎంపీపీ తోట రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి, ఏఓ సుధా మాధురి మాట్లాడుతూ రైతన్న మీకోసం వారోత్సవాలను పురస్కరించుకొని వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి రైతు కుటుంబం దగ్గరకు వెళ్లి వ్యవసాయ శాఖ పరంగా సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు, సలహాలు రైతులకు సూచించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ పరంగా వారికి కావలసిన వాటి గురించి కూడా రైతుల దగ్గర నుంచి సమాచారం తీసుకుని ఈ సర్వే మొత్తం పూర్తయిన తర్వాత మూడు సీజన్ ల వరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆండ్రాయిడ్ ఫోన్ వాడుతున్న ప్రతి రైతుకు కూడా కల్టివేటర్ యాప్ అనేది ఇన్స్టాల్ చేయడం జరుగుతుందని,దీని ద్వారా రైతులకు అవసరమైన సమాచారం పొందే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి సూరిబాబు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మిడివరప్పాడులో రైతన్నా మీ కోసం





**రావులపాలెం పెన్ పవర్ నవంబర్24:**రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడులో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.
రైతులను రాజులుగా తీర్చిదిద్దడం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని తెలిపారు.
శాస్త్రీయ విధానాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సేద్యం, అగ్రిటెక్ వినియోగంతో లాభసాటి వ్యవసాయం సాధ్యమని చెప్పారు. డ్రోన్ సేవలు, యంత్రాల సరఫరా, పెట్టుబడి సాయం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.
పురుగుమందులు, యూరియా అధిక వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, ద్రవ జీవామృతం వాడితే ఖర్చు తగ్గి మంచి దిగుబడి వస్తుందని సూచించారు. రావులపాలెంలో త్వరలో అవగాహన కోసం ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో జర్నలిస్ట్ చట్టాలను అమలు చేయాలి





-ఏపీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

**ఏలూరు నవంబర్ 24 పెన్ పవర్** రాష్ట్రాలలో జర్నలిస్ట్ లకు ఇస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన పెన్షన్లు ఇళ్లస్థలాలు, ఆంధ్రప్రదేశ్లో కూడా జర్నలిస్టులకు అమలు చేయాలని ఇతర శాసనసభ్యులతో చర్చించి అసెంబ్లీ జీరో అవర్లో యూనియన్లకు అతీతంగా మాట్లాడి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏలూరు జిల్లా యూనియన్ పాత్రికేయుల కార్తీక మాస వన సమారాధన స్థానిక చెదిమెళ్ళలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో పాత్రికేయులకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ఏపీలో కూడా అమలు చేయాలని సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి, రాష్ట్రంలో జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రతిపాదిత సమస్యల పరిష్కారం కోసం నిర్ణీత గడువు పెట్టుకొని జర్నలిస్టుగా ఎన్ని సంవత్సరాలు పని చేస్తున్నారు, ఎవరిని పరిగణలోకి తీసుకోవాలి (ఫోటోగ్రాఫర్ కెమెరామెన్ విలేఖరి) ఈ ముగ్గురు కూడా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తారు కాబట్టి అర్హత ఉన్న జర్నలిస్టులకు సంబంధించి పెన్షన్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులకు సంబంధించి ఒక వెనిజుపత్రం సమర్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

**-జర్నలిస్ట్ చట్టాలను అమలు చేయాలి**

ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్ట్ చట్టాల్ని పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల చట్టం 1955, జర్నలిస్ట్ వేతన చట్టం 1968 ఈ రెండు చట్టాలను రద్దు చేశారని ఈ రెండు చట్టాలను పునరుద్ధరించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందని ఆరోపించారు చట్టాలు అమలయితే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, జీతాలు అమలు అవుతాయి అన్నారు. కోడ్ లు యాజమాన్యాల జయ దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటాయని అటువంటి కోట్లు తమకు వద్దని, ఇప్పటికే ప్రజా సంఘాలు 26వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చాయన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు దేశంలో 15 రాష్ట్రాలు పెన్షన్ ఇస్తున్నాయని, ఈ విధానం ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని చట్టసభల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పెన్షన్ గురించి ఇప్పటికే ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని, దీనికి అవసరమైన హెల్త్ కార్డుల వలె జర్నలిస్ట్ సంఘాలు ప్రభుత్వానికి కంట్రిబ్యూషన్ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. స్థానికంగా ఉన్న నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు ఆయా ఆయా నియోజకవర్గాలలో చొరవ తీసుకుని ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు –ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

**ఎగ్గొట్టే ప్రయత్నమే**

జర్నలిస్టులు అనేవారు ఏ ఛానల్ లో పని చేస్తున్నావు అనవసరమని ముందు జర్నలిస్టుగా నమోదు చేయించుకోవాలని, జర్నలిస్టు ఎంతమంది ఉన్నారో తేల్చుకున్నాక అక్రిడేషన్లు విషయం పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం చెప్తుందని, ఇది అక్రిడేషన్ల ఎగ్గొట్టే ప్రయత్నం గా కనిపిస్తోందని సీనియర్ జర్నలిస్ట్ బాలసరి అన్నారు. రాష్ట్రంలో అన్ని సంఘాలు ఈ విషయంలో జోక్యం చేసుకొని మండల స్థాయిలో ప్రతి ఒక్కరికి కూడా అక్రిడేషన్లు లభించేలా పోరాటం చేయాలని ఆయన కోరారు శాసనసభ్యులు బడేటి చంటి కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు లను యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సీనియర్ పాత్రికేయులు శంకర్రావు, అయ్యంగార్, జబ్బీర్, సోమశేఖర్, రామ్మోహన్ రావు, ఆచంట వెంకటేశ్వరరావు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ విగ్రహా నిర్మాణకర్త దొడ్డా సత్తిపండు కు ఘన సత్కారం



**ఆలమూరు,పెన్ పవర్, నవంబర్ 24:**తల్లిదండ్రుల ఉన్నతమైన ఆశయాన్ని నెరవేర్చేందుకు ఒక సాధారణ వ్యక్తి దొడ్డా సత్తిపండు తన ఆర్థిక స్తోమతకు మించి రూ.ఐదు లక్షల వ్యయంతో అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని విగ్రహాన్ని ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామంలో నిర్మించారు. దాత సేవలను గుర్తించిన కడియంకు చెందిన బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గిరిజాల బాబు తన సభ్యుల బృందంతో కలిసి విగ్రహం నెలకొల్పిన సంధిపూడిలో పర్యటించారు.సత్తిపండు తన తల్లిదండ్రులు వెంకయ్య, భూలోకమ్మ జ్ఞాపకార్థం వారి కోరికను నెరవేర్చేందుకు రూ. ఐదు లక్షలతో గ్రామంలో కాటన్ దొర విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు,రైతులు సేదతీరే వేదికను మూడు సెంట్లు స్థలంలో శోభాయమానంగా నిర్మించడం అభినందనీయమని అధ్యక్షులు గిరిజాల బాబు కొనియాడారు. అనంతరం కాటన్ దొర విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సత్తిపండు ను ఘనంగా సత్కరించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావు, బాధ్యత సేవా సంస్థ సభ్యులు దొడ్డా బుజ్జి,పున్నమి రాజు, కొక్కిరాల వెంకటేశ్వరరావు, మహేష్,తోట వెంకటేశ్వర్లు,వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 24:**మండల దీక్ష పూర్తి చేసుకున్న ఆలమూరు మండలం చెముడులంక గారపాటి శివన్నారాయణ గురుస్వామి పీఠం అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ పీఠంకు చెందిన 45 మంది స్వాములు ప్రత్యేక బస్సులో ఆదివారం రాత్రి పయనమయ్యారు. వారం రోజులు పాటు ఈ యాత్ర కొనసాగుతుంది. అలాగే శబరిమల యాత్ర సందర్భంగా ఆ గ్రామ కోదండ రామాలయంలో ఇరుముడి కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగింది.మాల ధరించిన స్వాముల బంధుమిత్రులతో సందడి నెలకొంది.

# మాతృ వియోగంతో బాధపడుతున్న నెక్కింటి బుజ్జిని పరామర్శించిన పాపారావు.




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 24:**మాతృ వియోగంతో బాధపడుతున్న ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు నెక్కంటి బుజ్జి కుటుంబ సభ్యులను ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు సోమవారం పరామర్శించారు. తొలుత దివంగత నెక్కంటి రామసీత కమల చిత్రపటానికి నివాళు లర్పించారు. నెక్కంటి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పెద్దిరాజుకు మాతృవియోగం - సానుభూతి తెలిపిన ప్రముఖులు





**పెన్ పవర్ - ఉంగుటూరు,నవంబర్ 24:**ఉంగుటూరు సీనియర్ జర్నలిస్టు పాండ్రాకుల వెంకట పెద్దిరాజు తల్లి సావిత్రమ్మ (80) శుక్రవారం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల స్థానికంగా విషాదం నెలకొంది.
ఈ సందర్భంగా, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, జర్నలిస్టులు అడపా మాణిక్యాలరావు, టి. గంగాధరరెడ్డి సోమవారం పెద్దిరాజును పరామర్శించి, సావిత్రమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
అలాగే, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, మానవత జిల్లా నాయకులు సాగిరాజు జానకిరామరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు పెద్ద ఎత్తున పెద్దిరాజును పరామర్శించి, ఆయన తల్లి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.
సావిత్రమ్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ఇవ్వాలని పలువురు కోరుకున్నారు.

# 93 పరుగులు.. 6 వికెట్లు: టీమిండియాను ఒంటి చేత్తో వెనక్కి నెట్టిన సౌతాఫ్రికా ఆల్ రౌండర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్టులో గత రెండు రోజులు ఒక్క ఆటగాడే హైలెట్ గా నిలిచాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో కొరకరాని కొయ్యలా మారి టీమిండియాను డేంజర్ జోన్ లో పడేశాడు. అతడెవరో కాదు సౌతాఫ్రికా బౌలింగ్ ఆల్ రౌండర్ మార్కో జాన్సెన్. రెండో రోజు ఆటలో భాగంగా 93 పరుగులు చేసి సఫారీ భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించిన జాన్సెన్.. మూడో రోజు బౌలింగ్ లో ఏకంగా 6 వికెట్లు పడగొట్టి భారత జట్టును తక్కువ స్కోర్ కే పరిమితమయ్యేలా చేశాడు. ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా గెలిస్తే దానికి ప్రధాన కారణం జాన్సెన్ అనే చెప్పాలి. రెండో రోజు ఆటలో భాగంగా వెర్రెయిన్ వికెట్ తీసి సంతోషంలో మునిగిపోయిన ఇండియాకు జాన్సెన్ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు. మరి కాసేపట్లో ఆలౌట్ కావడం గ్యారంటీ అనుకుంటే భారత బౌలర్లను చితక్కొట్టాడు. టెస్టుల్లో వన్డే శైలిలో బ్యాటింగ్ చేస్తూ దుమ్ములేపాడు. కేవలం 91 బంతుల్లోనే 93 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. జాన్సెన్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లతో పాటు ఏకంగా 7 సిక్సర్లున్నాయి. ముత్తుస్వామితో కలిసి 8వ వికెట్ కు 97 పరుగులు జోడించిన జాన్సెన్.. చివరి రెండు వికెట్లను లోయర్ ఆర్డర్ ను పెట్టుకుని 58 పరుగులు రాబట్టాడు. ఇండియాలోని అందరి బౌలర్లను అలవోకగా ఆడి తేన కెరీర్ లో బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు.

**మూడో రోజు ఆరు వికెట్లు:**

టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో జాన్సెన్ ధాటికి పూర్తిగా తేలిపోయింది. తొలి మూడు వికెట్లు సఫారీలకు స్పిన్నర్ల రూపంలో వచ్చాయి. అయితే ఆ తర్వాత ఈ స్టార్ పేసర్ హవా స్టార్ట్ అయింది. పేసర్లకు అంతగా సహకరించని భారత పిచ్ లపై బౌన్సర్లు విసురుతూ మూడో రోజు రెండో సెషన్ లో మూడు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మొదట పంత్ ను ఔట్ చేసిన ఈ సఫారీ పేసర్ అతి పెద్ద వికెట్ తీసుకున్నాడు. జాన్సెన్ వేసిన బంతిని ముందుకొచ్చి ఆడిన పంత్.. వికెట్ కీపర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.జాన్సెన్ వేసిన బౌన్సర్ ను ఆడే క్రమంలో నితీష్ బ్యాట్ ఎడ్జ్ తీసుకొని బంతి గల్లీ వైపుగా వెళ్ళింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న మార్క్రామ్ దూరంగా వెళ్తున్న బంతిని డైవ్ చేస్తూ అందుకున్నాడు. ఇదే ఊపులు ఒక బౌన్సర్ తో జడేజా ను ఔట్ చేయడంతో జాన్సెన్ ధాటికి ఇండియా 122 పరుగుల వద్దకు ఏడో వికెట్ కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. లంచ్ తర్వాత లోయర్ ఆర్డర్ లో కుల్దీప్, బుమ్రా వికెట్లు తీసుకొని ఓవరాల్ గా 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తానికి ఓ వైపు బ్యాటింగ్ లో మరోవైపు బౌలింగ్ లో టీమిండియాను ఈ సఫారీ ఆల్ రౌండర్ దెబ్బ కొట్టాడు. గౌహతి వేదికగా జరుగుతున్న ఈ టెస్ట్ విషయానికి వస్తే టీమిండియా పూర్తిగా వెనకపడింది. మూడో రోజు బ్యాటింగ్ లో తేలిపోవడంతో సఫారీలు ఈ టెస్టుపై పట్టు బిగించారు. తొలి ఇన్నింగ్స్ లో 288 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించిన సౌతాఫ్రికా మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్ లో వికెట్ నష్టపోకుండా 26 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్ (13), ఐడెన్ మార్క్రామ్ (12) క్రీజ్ లో ఉన్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో 314 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఇప్పటికే ఓటమికి చేరువైన టీమిండియా డ్రా చేసుకోవడం కూడా కష్టంగానే కనిపిస్తోంది.

# ఫైనల్లో సూపర్ ఓవర్ మజా.. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టైటిల్ గెలుచుకున్న పాకిస్థాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టైటిల్ ను పాకిస్థాన్ ఏ జట్టు గెలుచుకుంది. ఫైనల్లో బంగ్లాదేశ్ ఏ పై సూపర్ ఓవర్ లో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టి ట్రోఫీ అందుకుంది. ఆదివారం (నవంబర్ 23) వెస్ట్ ఎండ్ పార్క్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ కూడా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారి తీసింది. సూపర్ ఓవర్ లో బంగ్లాదేశ్ 6 పరుగులు మాత్రమే చేయగలిగింది. 7 పరుగుల లక్ష్యాన్ని పాకిస్థాన్ 4 బంతుల్లో ఛేజ్ చేసి గెలిచింది. ఈ మ్యాచ్ లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు బంగ్లాదేశ్ కు చివరి రెండు ఓవర్లలో 27 పరుగులు అవసరం. ఈ దశలో పాక్ విజయం ఖాయమని భావించారు. అయితే షాహిద్ అజీజ్ వేసిన ఇన్నింగ్స్ 19 ఓవర్లో అబ్దుల్ గఫార్ సక్లైన్ 20 పరుగులు రాబట్టి మ్యాచ్ ను బంగ్లా వైపు తిప్పాడు. చివరి ఓవర్లో బంగ్లా విజయానికి 7 పరుగులు కావాల్సి ఉండగా.. అహ్మద్ డానియల్ కేవలం 6 పరుగులే ఇచ్చి మ్యాచ్ ను టై చేశాడు. చివరి బంతికి రెండు పరుగులు కావాల్సి ఉండగా సింగిల్ మాత్రమే వచ్చింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారి తీయడంతో పాకిస్థాన్ అలవోక విజయాన్ని సాధించి టైటిల్ తమ ఖాతాలో వేసుకుంది.


ఈ ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. సాద్ మసూద్ 38 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. అరాఫత్ మిన్హాస్ (25), మాజ్ సదఖత్ (23) రాణించారు. మిగిలిన వారందరూ సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. బంగ్లా బౌలర్లలో రిపాన్ మోండోల్ మూడు వికెట్లు పడగొట్టి పాక్ ను కట్టడి చేశాడు. లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 26 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో సుఫియాన్ ముఖీమ్ 4 ఓవర్లలో కేవలం 11 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. మాజ్ సదఖత్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# అఖండ మేకర్స్.. స్ట్రాంగ్ ఓపెనింగ్స్ పై కన్నేశారా?

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. బ్లాక్ బస్టర్ హిట్ అఖండ మూవీకి సీక్వెల్ గా రూపొందుతున్న ఆ సినిమా.. మరికొద్ది రోజుల్లో థియేటర్స్ లో రిలీజ్ కానుంది. పాన్ ఇండియా రేంజ్ లో భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5వ తేదీన గ్రాండ్ గా విడుదల అవ్వనుంది.బాలయ్య.. అఖండ సీక్వెల్ తో తాండవం చేయనున్నారని.. ఆడియన్స్ విపరీతంగా అలరించనున్నారని అంతా ఇప్పటికే ఫిక్స్ అయిపోయారు. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ను విట్నెస్ చేసిన తర్వాత ఆకాశాన్ని తాకే రేంజ్ లో అంచనాలు పెట్టుకున్నారు. రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్.. అందరినీ ఆకట్టుకుని ఫిదా చేసింది.అయితే ఇప్పుడు అఖండ 2 తాండవం మేకర్స్.. ముందు రోజు ప్రీమియర్స్ వేసే ప్లాన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వార్తలు రాగా.. ఆ విషయంపై ఆల్మోస్ట్ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 4వ తేదీన పెయిడ్ ప్రీమియర్స్ వేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని సినీ వర్గాల్లో ఇప్పుడు టాక్ వినిపిస్తోంది.అంటే విడుదలకు ముందు రోజే.. అఖండ సీక్వెల్ మోత మోగనుందని చెప్పాలి. అదే సమయంలో బాలయ్య.. డిసెంబర్ 4వ తేదీ నుంచే తాండవం చేయనున్నారన్న మాట. ఆడియన్స్ అంచనాలను అందుకుని.. ప్రీమియర్స్ నుంచే మూవీకి పాజిటివ్ టాక్ వస్తే ఇక తిరుగులేదు. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో వసూళ్ల వర్షం కురవడం పక్కా అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అప్పుడు ఓపెనింగ్స్ కూడా స్ట్రాంగ్ గా వస్తాయి.ఆడియన్స్ ను ఆకట్టుకునే విధంగా సినిమాలో కంటెంట్ ఉంటే.. ప్రీమియర్స్ మేకర్స్ కు ప్లస్ పాయింట్ గా మారనున్నాయి. అలా ప్రీమియర్ ద్వారా సాలిడ్ ఓపెనింగ్స్ పై మేకర్స్ కన్నేసినట్లు కనిపిస్తుంది. అయితే ప్రీమియర్స్ కు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి త్వరలో జీవోను మేకర్స్ అందుకోనున్నారని సమాచారం. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం నుంచి కూడా ఈజీగా జీవో రానుందని టాక్. ఎందుకంటే నైజాంలో దిల్ రాజు.. మూవీని విడుదల చేస్తున్నారు.ఇక సినిమా విషయానికొస్తే.. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న అఖండ సీక్వెల్ ను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్రా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు.



## అనుపమ ఫేమ్ నిధి షా స్టైలిష్ ఫోటోలను షేర్ చేసింది



## 120 బహదూర్ ప్రీమియర్‌లో రాశి ఖన్నా మెరిసింది



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965